క్లుప్తంగా

10న ఐటీఐలో అప్రెంటిస్ మేళా

మేడ్చల్: మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 10న అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. మేళాలో 20 బడా కంపెనీలు పాల్గొంటాయని, అర్హతలు ఉన్న వారు పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఆమె కోరారు. వివరాలకు ఫోన్: 99637 29969.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా మల్లేష్

మేడ్చల్: కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడిగా రాజబొల్లారం గ్రామానికి చెందిన బి.మల్లేష్ నియమితులయ్యారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర చైర్మన్ కుమార్ నియమించగా నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు మహేష్ నియామక పత్రం అందజేశారు.

ఘనంగా కట్టమైసమ్మ కల్యాణం



మేడ్చల్: పట్టణంలోని ఆర్‌టీసీ కాలనీలోని కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్మాణం చేసి మండల రోజులు పూర్తికావడంతో నిర్వాహకులు అమ్మవారి కల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పూజల్లో కౌన్సిలర్లు మానస శ్రవణ్‌కుమార్ గుప్తా, ప్రియాంక మధుకర్‌యాదవ్, నిర్వాహకులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



మేడ్చల్: 20 మంది విద్యార్థులతో ప్రయాణిస్తున్న స్కూల్ బస్సుకు మేడ్చల్‌లో ప్రమాదం తృటిలో తప్పింది. పట్టణంలోని కేవీజీ హైస్కూల్ బస్సు గురువారం పిల్లలను తీసుకుని తుమ్మచెరువు కట్టపై నుంచి వెళ్తుండగా గుంతలో పడి ఓ వైపు ఒరిగింది. ఇరుకైనా కట్టపై నుంచి స్కూల్‌కు వెళ్తుండగా గుంతలో దిగి ఓవైపు ఒరిగిపోయింది. వెంటనే పిల్లలు బస్సులోంచి దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. బస్సును డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతోనే ఇలా జరిగిందని పలువురు ఆరోపించారు.

100 మందికి రంజాన్ కిట్స్



జవహర్‌నగర్: ఇత్తెహాద్ ఉల్ ముస్లీమీన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జవహర్‌నగర్‌లో గురువారం 100 మందికి రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలంగా ప్రతినెలా పేదలు, వితంతువులకు సరుకులు అందజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సేవలు విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మహ్మద్ రఫీక్, అబ్దుల్ హమీద్, మహ్మద్ గఫార్, ఎండి.నజీమ్ పాషా, అలీ, మహ్మద్ ఫరూక్, నియామత్‌ఖాన్, సాదిక్, అబ్దుల్ మతిన్, ఎండీ.రఫీభాయ్, అమీర్, సుబాన్, తాజుద్దీన్, అలీ తదితరులు పాల్గొన్నారు.

సోలీస్ యాజమాన్యానికి ఆశీర్వచనం



కీసర: ఇటీవల నిర్వహించిన కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసరగుట్టలో యాత్రికుల సౌకర్యార్థం పాలు, మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేసిన నగరంలోని ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన సోలీస్ ఐ ఆసుపత్రి యాజమాన్యానికి ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ, వేద పండితులు కలిసి కీసరగుట్ట స్వామివారి ఆశీర్వచనంతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కొత్త రామారావు, వేద పండితులు రవికుమార్, రవి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్థాయీ సంఘాలున్నాయా?

సమావేశాలకు దూరంగా స్థాయీ సంఘాల కమిటీ సభ్యులు

- గ్రామాల్లో లోపాలను ఎత్తి చూపుతూ.. అభివృద్ధికి సహకరించేందుకు నాలుగు స్థాయీ సంఘాలు
- ఒక్కో కమిటీలో 10–15 మంది సభ్యులు.. ఇందులో 50 శాతం మహిళా సభ్యులు
- నగర శివారు మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని 619 జీపీల్లో 2,476 స్థాయీ సంఘాలు



సాక్షి, మేడ్చల్ జిల్లా: గ్రామస్థాయిలో లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తి చూపినప్పుడే పంచాయతీల పాలన మెరుగవుతుంది. పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నెలనెలా పల్లె ప్రగతి ద్వారా నిధులు విడుదల చేస్తోంది. అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడంతో పాలకవర్గాలు స్థానిక స్థాయీ సంఘాల, సలహాలను పక్కన పెడుతున్న పరిస్థితి పంచాయతీల్లో నెలకొంది. 2014 నుంచి స్థానిక స్థాయీ సంఘాల ఎంపిక తెర్లపైకి వచ్చింది. ప్రతీ పంచాయతీలో హరితహారం, వాటర్–శానిటేషన్, విద్యుత్తు, వర్క్స్ కమిటీల పేరుతో నాలుగు సంఘాలు పాలకవర్గాలకు అనుసంధానంగా ఎంపిక చేశారు. కానీ ఏ పంచాయతీలోనూ స్థానిక స్థాయీ సంఘాలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలకవర్గ సమావేశాల్లోనూ ప్రాధాన్యం ఇవ్వకపోతుండటంతో కొన్ని పంచాయతీల్లో స్థాయీ సంఘాల సభ్యులు సమావేశాల దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. చాలా గ్రామ పంచాయతీల్లో అసలు స్థాయీ సంఘాలు ఉన్నాయనే విషయం కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.

ప్రతి రెండు మాసాలకు ఒకసారి..

మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో 619 గ్రామ పంచాయతీలు ఉండగా, ఇందులో మేడ్చల్ జిల్లాలో 61, రంగారెడ్డిలో 558 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఒక్కో పంచాయతీలో నాలుగు స్థాయీ సంఘాలను ఎంపిక చేశారు. కమిటీలో సర్పంచ్ చైర్మన్‌గా, కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వీరిద్దరితో కలిపి ప్రతీ స్థాయీ సంఘం కమిటీలో 10 నుంచి 15 మందితో సభ్యులు ఉంటారు. ఇందులో యాభైశాతం మంది మహిళలు ఉంటారు. మొత్తం 619 పంచాయతీలకు గాను 2,476 సంఘాలు ఉన్నాయి. ఇందులో సర్పంచులు, కార్యదర్శులు మినహా దాదాపు 35 వేల మంది సభ్యులుగా ఉన్నారు. ఈ స్థాయీ సంఘం కమిటీ సభ్యులు ప్రతి రెండు మాసాలకు ఒకసారి గ్రామ సర్పంచ్(కమిటీ చైర్మన్), కార్యదర్శి(కమిటీ కన్వీనర్) ఆధ్వర్యంలో సమావేశమై గ్రామ అభివృద్ధి, సమస్యలు, లోపాలు తదితర విషయాలు చర్చించి, తీర్మానం చేస్తారు. ఈ తీర్మానాలు సంబంధిత జీపీ పాలకవర్గం సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలతోపాటు గ్రామంలో తలెత్తిన సమస్యలు పరిష్కారానికి నోచుకునే అవకాశం ఉంటుంది. అయితే.. ఈ స్థాయీ సంఘాలకు ప్రభుత్వ పరంగా గౌరవ వేతనం, లబ్ధి కానీ ఉండదు. గ్రామాభివృద్ధికి వీరిచ్చే సలహాలు, సూచనలే కీలకంగా ఉంటాయి. కనీసం వారిని పాలక వర్గాలు గ్రామ సభలకు కూడా ఆహ్వానించడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

పంచాయతీ స్థాయీ సంఘాలు ఎందుకంటే..

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డు, శ్మశానవాటికల నిర్వహణకు సలహాలు ఇచ్చేందుకు స్థాయీ సంఘాలు ఉపయోగపడతాయి. అలాగే, వీధి దీపాలను పరిశీలిస్తూ విద్యుత్ పొదుపునకు సహకరించడం, నర్సరీల నిర్వహణకు సూచనలు చేయటం, మొక్కలు నాటడం, పచ్చదనం పెంపొందించడం, ప్రజాపనులు, సంతలకు సంబంధించి పర్యవేక్షణ, సూచనలు చేయడానికి స్థాయీ సంఘాలు ఎంతగానో దోహదం చేయనున్నాయి.

> **సలహాలు స్వీకరిస్తే అభివృద్ధికి దోహదం**
>
> గ్రామ పంచాయతీల పాలకవర్గాలు స్థాయీ సంఘాల సలహాలు, సూచనలను స్వీకరిస్తే గ్రామాభివృద్ధికి మరింత దోహదపడుతుంది. స్థాయీ సంఘాల్లో అన్నివర్గాల వారికి, ప్రధానంగా మహిళలకు ప్రాతినిధ్యం ఎక్కువగా ఉంటుంది. గ్రామంలోని ఏ మూలన ఏ సమస్య ఉందనే విషయం స్థాయీ సంఘాల సభ్యుల ద్వారా సులభంగా తెలిసిపోతుంది. తదనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ సమస్యలను పరిష్కరించుకునే ఆస్కారం ఉంటుంది.
>
> – స్మిత, డీఎల్‌పీఓ, మేడ్చల్ జిల్లా

పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు



పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి

కీసర: పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన నిరుపేదలకు ప్రభుత్వం జీవో నెంబర్ 58 కింద మంజూరైన ఇళ్ల పట్టాల సర్టిఫికేట్లను అందించే కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదలకు జీవో నంబర్ 58 కింద ఇంటి యాజమాన్యం హోదా ఇస్తూ ఇళ్ల పట్టా సర్టిఫికేట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి పేదలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ నేతలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సుమారు 180 మంది పేదలకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొత్త సురేఖభాస్కర్‌గౌడ్, కొత్తహేమలతశ్రీనివాస్, వెంకటేష్, నానునాయక్, సుజాతశ్రీనివాస్, గోగుల సరితావెంకటేష్, స్వప్నహరిగౌడ్, అనురాధ, రమేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొకుట్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు





టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

కీసర: టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం కీసరలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ వేదపండితులు స్వామివారి ఆశీర్వచనంతోపాటు, మహాప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. అనంతరం కీసర చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి కీసర ఓఆర్‌ఆర్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివెళ్లారు. పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ నేతలు మల్లు రవి, తోటకూర జంగయ్యయాదవ్, వేముల మహేష్‌గౌడ్, రామిడి విజయ్‌రెడ్డి, నల్ల మధుసూదన్‌రెడ్డి, కందాడి శివరాంరెడ్డి, గోగుల సరితావెంకటేష్, చిక్కు రమేష్‌ముదిరాజ్, జూపల్లి శోభారాణి, జూపల్లి రవీందర్, ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, ముప్పు రామారావు, సామల శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, దయానంద్‌గౌడ్ కందాడి సత్తిరెడ్డి, చర్లపల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



మేడ్చల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



ఘట్‌కేసర్‌లో బీజేపీ ఆవిర్భావ వేడుకలో మాట్లాడుతున్న హనుమాన్, ప్రవీణ్‌రావు

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మేడ్చల్ మున్సిపాలిటీలు, మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ సాధించిన విజయాలను వివరించారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు



కీసరలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో..



రాంపల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

శామీర్‌పేట్: ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటూ సేవలందించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కల్యాణలక్ష్మీ లబ్ధిదారులకు ఎంసీపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మండల పరిధిలోని కల్యాణలక్ష్మీ లబ్ధిదారులైన 47 మందికి చెక్కులను అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9 మంది లబ్ధిదారులకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్‌కు చెక్కులు అందజేశారు. అనారోగ్య సమస్యల కారణంగా దరఖాస్తు చేసుకోగా వారికి రూ.3,98,500 చెక్కులను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. మున్సిపల్ కమిషనర్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాలరాజ్, హేమంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సంజీవగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

10న మాస్టర్ ట్రైనర్లతో సమావేశం

మేడ్చల్: గ్రామ పంచాయతీ స్థాయి కార్యనిర్వహణ మాస్టర్ ట్రైనర్లతో ఈనెల 10వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పద్మావతి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వీఓలు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని జవహర్‌నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ చెన్నాపురంలో డిప్యూటీ మేయర్ సహకారంతో, కాలనీవాసుల సొంత నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్‌నగర్ కార్పొరేషన్ ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి పనుల్లో కాలనీవాసుల కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు బింగి సతీష్‌గౌడ్, మహేష్, శ్రీమన్, సాదిక్, మల్లారెడ్డి, ఎల్లస్వామి, నర్ర మహేష్, లక్ష్మణ్‌గౌడ్, బహదూర్, నర్సింహచారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.1.7 కోట్లు



ఘట్‌కేసర్: మున్సిపాలిటీ పాలకవర్గం వినతి మేరకు మంత్రి మల్లారెడ్డి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.1.07 కోట్లు విడుదల చేశారని మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్ అన్నారు. పట్టణంలో గురువారం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీకి కేటాయించిన నిధులు రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లకు వినియోగించాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిల్ సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

ఘనంగా సీఎంఆర్‌ఐటీ కళాశాల వార్షికోత్సవం



విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలో సీఎంఆర్‌ఐటీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి ప్రసంగించారు. అనంతరం ఉత్తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. మీటర్ చిత్రం హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ అతుల్య రవితో పాటు మీటర్ చిత్ర బృందం పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, సీఎంఆర్ గ్రూప్స్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీఎంఆర్‌ఐటీ డైరెక్టర్ జంగారెడ్డి, రాజిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం వద్దు



ఘట్‌కేసర్: మేడపాటినగర్‌లో ఇళ్ల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్‌ను వెంటనే నిలిపివేయాలని కమిషనర్ వేమనరెడ్డికి స్థానికులు గురువారం వినతి పత్రం అందజేశారు. సెల్ టవర్ నిర్మాణంతో సమీపంలో ఉన్న తెలుగు, ఉర్దూ మీడియం స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు, గర్భిణులు రేడియేషతో అనారోగ్యానికి గురవుతారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ వార్డు సభ్యులు దేవేందర్‌ముదిరాజ్, మీనా, మైనార్టీ కుతుబ్, ఈడబ్ల్యూఎస్ అధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి శశిధరన్, రాధాకృష్ణముదిరాజ్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతుడు ఈటల రాజేందర్ నివాసంలో కార్మికుడు



మృతుడు శేఖర్ (ఫైల్)

మేడ్చల్‌రూరల్: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మంగిల గ్రామానికి చెందిన విడమ శేఖర్(39) భార్య రాజేశ్వరితో కలిసి మండలంలోని పూడూర్ గ్రామ పరిధిలోని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసంలో కార్మికుడిగా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం సమయంలో శేఖర్ తన ద్విచక్ర వాహనంపై కూరగాయలు కొనేందుకు సమీప గ్రామమైన మునీరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డులో గుర్తుతెలియని కారు శేఖర్ బైక్‌ను ఢీకొంది. దీంతో తీవ్రగాయాపాలైన అతడు అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద తీరు పరిశీలించిన ఈటల..

తన నివాసంలో పనిచేసే కార్మికుడు శేఖర్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుడు శేఖర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.

శోభాయమానం.. వీర హనుమాన్ విజయయాత్ర



ఘట్‌కేసర్‌లో వీర హనుమాన్ శోభాయాత్ర




నాగారంలో విజయోత్సవ ర్యాలీలో నేతలు, స్థానికులు

వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం అన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున పూజలు, ర్యాలీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎటు చూసినా కాషాయ జెండాలతో ఆ ప్రాంతాలు శోభను సంతరించుకున్నాయి. పెద్దఎత్తున యువత పాల్గొని విజయయాత్రను ఉత్సాహంగా నడిపించారు. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలతో ఆ ప్రాంతాలు మార్మోగాయి.



మేడ్చల్‌లో హనుమాన్ శోభాయాత్ర



చీర్యాల ఆలయంలో హారతి ఇస్తున్న వేదపండితుడు



పొన్నాల్ గ్రామంలో ఆంజనేయస్వామి పూజల్లో భక్తులు



యమ్నంపేట్ ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ కొండల్‌రెడ్డి